# డిటెక్టివ్ కథలు

# ముక్కోపి సాక్ష్యం

## — ఎర్ల్ స్టాన్లీ గార్డనర్

### జరిగిన కథ

జెబ్సన్ కమర్షియల్ కంపెనీ సేఫ్టీ వాల్టులోని డబ్బు ఎవరో దోచుకున్నారు. పాత క్రిమినల్ రికార్డున్న కంపెనీ ఉద్యోగి హార్వే కార్బిన్‌ని పోలీసులు అరెస్టు చేశారు. ప్రఖ్యాత లాయర్ పెర్రిమేసన్ అతని తరఫున కేసు వాదించడానికి సిద్ధమయ్యాడు. విచారణ ప్రారంభమైంది. ప్రాసిక్యూషను వారి సాక్ష్యం బలంగా వుండడంతో ముద్దాయి చేత నేరం ఒప్పించి శిక్ష తగ్గేలా చూడమని పెర్రిమేసన్‌కు సలహా ఇచ్చాడు పాల్ డ్రేక్. తర్వాత

"మీరు సిద్ధంగా వున్నారా?" అడిగాడు జడ్జి.

"సిద్ధంగా వున్నాను యువరానర్. ముద్దాయి తరఫున ఒకే ఒక్క సాక్షిని నేను పిలవదల్చుకున్నాను. ఆ సాక్షికి సమన్లు జారీ కావాలి. అతని దగ్గరున్న పత్రాలు కొన్నింటిని సాక్ష్యాధారాలు ప్రవేశ పెట్టడానికి వెంట తీసుకు రమ్మని కోర్తాను," చెప్పాడు మేసన్.

"ఎవరా సాక్షి? ఏమిటా పత్రాలు?" అడిగాడు జడ్జి.

మేసన్ త్వరత్వరగా పాల్ డ్రేక్ నిలబడ్డ చోటికి చేరుకున్నాడు. "చెత్త పోగు చేసే బిజినెస్సు చేస్తున్నవే, అతని పేరేమిటి?— పిల్లికి బిచ్చం పెట్టని ఆ పిసినారి," అనడిగాడు.

"జార్జి అడీ."

మేసన్ జడ్జిగారి వైపు తిరిగాడు. "వాక్యావల్సిన సాక్షి పేరు జార్జి అడీ. అతను తీసుకురావల్సిన పత్రాలు గత రెండు నెలలుగా అతని చేతికొచ్చిన ఇరవై డాలర్ల నోట్లు."

"యువరానర్," ప్లాషర్ అభ్యంతరం చెప్పాడు. "అది న్యాయ సమ్మతం కాదు. న్యాయస్థానాన్ని హేళనకు గురిచేసే చర్య."

"ఈ సాక్షి చాలా ముఖ్యమైన వాడని కోర్టు వారికి మాట ఇస్తున్నాను. అతన్ని తెమ్మన్న పత్రాలు కూడా అంత ముఖ్యమైనవే. అవసరమైతే ఆ మేరకు ప్రమాణ పత్రం రాసివ్వడానికి నేను సిద్ధంగా వున్నాను. ఆ సాక్షికి సమన్లు జారీ చేయడానికి కోర్టువారు తిరస్కరించినట్లైతే ముద్దాయికి అన్యాయం జరుగుతుందని విన్న వించుకుంటున్నాను," అన్నాడు మేసన్.

"సమన్లు జారీ చేస్తాను. మీ మంచి కోసం చెబుతున్నాను మిస్టర్ మేసన్, ఈ సాక్ష్యం అప్రస్తుతం కాకుండా చూడాల్సిన బాధ్యత మీదే," పరీక్ష పెడుతున్న వాడిలా అన్నాడు జడ్జి హేజెల్.

## 6

జార్జి అడీ బోనెక్కాడు. చాలా రోజులుగా క్షవరం చేయకపోవడం వల్ల అతని గడ్డం మాసిపోయింది. కోర్టుకు రావల్సి రావడంతో తనకు పెద్ద అవమానం జరిగినట్టు ఫీలైపోతున్నాడతను. సాక్షిగా ప్రమాణ స్వీకారం చేస్తుండగానే పెర్రిమేసన్ వైపు గుర్రుగురిమి చూశాడు.

"చూడండి అడీగారూ, జెబ్సన్ సిటీలో చెత్తపోగు చేసే కాంట్రాక్టరు మీరేనా?" అడిగాడు మేసన్.

"నేనే."

"ఎన్నాళ్ళ నుంచి మీరు చెత్త పోగు చేస్తున్నారు?"

"అయిదేళ్ళు దాటి పోయింది. ఇదిగో చూడండీ..."

జడ్జి హేజెల్ తన గేవెల్‌తో బల్లమీద మోదాడు. "సాక్షి తనకు అడిగిన ప్రశ్నలకు మాత్రమే సమాధానం చెప్పాలి. అనవసరంగా మధ్యలో వ్యాఖ్యానాలు చేయగూడదు."

"నా కిష్టమొచ్చింది నేను చెప్పి తీర్తాను," అన్నాడు అడీ.


"ఇక చాలు. కోర్టు ధిక్కారణ నేరానికి జైలు కెళ్ళాలని వుందా మిస్టర్ అడీ?" అన్నాడు జడ్జి.

"నాకేం జైలు కెళ్ళాలని లేదు. కానీ, నేను..."

"అలాగైతే కోర్టుని గౌరవించాలని గుర్తుంచుకోండి. ఇక మీరు కూర్చోని అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పండి. ఇది న్యాయస్థానమనే విషయం మర్చిపోవద్దు," జడ్జి హెచ్చరించాడు. కొద్ది క్షణాలు నిశ్శబ్దం. "ఆల్ రైట్, మీరు కానివ్వండి మిస్టర్ మేసన్."

"ఈ నెల పదిహేనో తేదీకి ముందు ముప్ఫై రోజుల్లో మీరే బ్యాంకులోనైనా డబ్బు డిపాజిట్





## పెర్రిమేసన్ పరిశోధన

వేశారా?'' అడిగాడు మేసన్.

"లేదు.''

"గత రెండు నెలలుగా మీ చేతికొచ్చిన ఇరవై డాలర్ల నోట్లన్నీ ఇప్పుడు మీ దగ్గరున్నాయా.''

"ఉండకేం జేస్తాయ్ ? ఉ ్నాయ్. ఇంతకీ అసలేమిటి మీ ఉద్దేశం? నేా ...బ్బు తెస్తుంటే ఏ దొంగ వెధవో నా మీద పడి ఇదంతా దోచుకోవా లనా? నాకు తెలీకడుగుతానూ....''

జడ్జి హేజెల్ తన న్యాయదండంతో బల్లమీద ధనా ధనా మోదాడు. "సాక్షి మరోసారి ఇలాంటి వ్యాఖ్యానాలు చేస్తే కోర్టు ధిక్కారణ నేరం కింద తప్పనిసరిగా శిక్ష విధించాల్సి వస్తుంది. చూడండి అడీగారూ, ఆ ఇరవై డాలర్ల నోట్లు తీసి గుమాస్తాగారి బల్ల మీదుంచండి.''

అడీ లోలోపలే గొణుక్కుంటూ ఓ ఇరవై డాలర్ల నోట్ల కట్టని ధనామంటూ బెంచిక్లర్కు ముందు పడేశాడు.

"ఇప్పుడు నాకు కొంత సహాయం అవసరమవుతుంది,'' చెప్పాడు మేసన్. "నా సెక్రటరీనీ గుమస్తానీ ఈ నోట్ల నెంబర్లు చెక్ చేయమని అడుగుతాను. ముందుగా కొన్ని నోట్లు తీస్తున్నాను.'' అంటూ ఆ నోట్ల కట్టలోంచి రెండు నోట్లు బయటికి లాగాడు.

"ప్రాసిక్యూషను వారు సాక్ష్యాధారంగా ప్రవేశపెట్టిన నెంబర్ల లిస్టుని పరిశీలించవలసిందిగా నా సెక్రటరీని అడుగుతున్నాను. నా చేతిలో వున్న రెండు నోట్లలో ఒకదాని నెంబరు ఎల్ 07083274 ఏ. రెండో నోటు నెంబరు ఎల్ 07579190 ఏ. ఈ నెంబర్లు రెండూ లిస్టులో వున్నాయా?'' అడిగాడు.

కోర్టు హాల్లో నిశ్శబ్దం ఏర్పడింది. డెల్లా స్ట్రీట్ వున్నట్టుండి అంది— "అవును, ఇక్కడో నెంబరుంది. ఎల్ 07579190 ఏ. నెంబర్ల లిస్టులో ఎనిమిదో పేజీ.''

"వాట్?'' అరిచాడు ప్రాసిక్యూటర్.

"ఎగ్జాక్ట్లీ,'' నవ్వుతూ అన్నాడు మేసన్.

"డిస్ట్రిక్టు అటార్నీ గరూ, ఈ నెల పధ్నాలుగో తేదీనాడు దొంగతనానికి గురైన డబ్బు ఎవరి దగ్గరైతే వున్నదో వారి మీదే కేసు పెట్టాల్సి వస్తే, మీ ఆఫీసు ఛార్జిషీటు ఫైలు వేయవలసింది జార్జి అడీ మీద.''


జార్జి అడీ సాక్షుల బోనులోంచి ఒక్కసారిగా బయటికి దూకేస్తూ పిడికిలి బిగించి పెర్రి మేసన్ మీదికొచ్చాడు. "అబద్ధం. అంతా అబద్ధం,'' అరిచాడతను. "పదిహేనో తేదీ తర్వాతి నోటు అందులో ఒక్కటి కూడా లేదు. కంపెనీ క్యాషియరు నా డబ్బంతా ఇరవై డాలర్ల నోట్లలోకి మార్చిస్తాడు. లావుగా వుండే నోట్ల కట్టలంటే నాకు చాలా ఇష్టం. ఆ కట్టలన్నీ నేను డబ్బాల్లో పెట్టి వాటి మీద తేదీ వేస్తాను.''

కోర్టు హాల్లో సైలెన్స్ కూడిన నిశ్శబ్దం అలుముకుంది. "మిస్టర్ మేసన్, ఇదంతా నాకే అర్థం కావడంలేదు,'' క్షణం తర్వాత అన్నాడు జడ్జి హేజెల్.

"చాలా సింపుల్ యువరానర్,'' చెప్పాడు మేసన్. "కోర్టువారు ఓ గంటసేపు విరామం తీసుకుని

"ఈ కట్టలోని మిగతా నోట్లు కూడా ఆ






జాబితా ప్రకారం చెక్ చేస్తే విషయం తేలిపోతుంది. బహుశా డిస్ట్రిక్ట్ అటార్నీగారు ఆశ్చర్యపోతారనుకుంటాను.''

ఆ మాట చెబుతూనే మేసన్ కూర్చుండిపోయి తన పేపర్లు బ్రీఫ్ కేసులోకి సర్దుకోనారంభించాడు.

## 7

డెలా స్ట్రీట్, పాల్ డ్రేక్‌లతో కలిసి పెర్రిమేసన్ ఇవాన్‌హో హోటల్ లాబీలో కూర్చున్నాడు.

''ఇంతకీ అసలు రహస్యం మీరు మాకెప్పుడు చెప్తారు?'' తీవ్రంగా గొంతు పెట్టి అతన్ని నిలదీస్తోంది డెలా స్ట్రీట్. ''అసలు విషయం మీరిప్పుడు చెప్పకపోతే మీమిద్దరం కలిసి మీ కాళ్ళూ చేతులూ విరగ్గొట్టేస్తాం. ఇంతకీ అసలు దొంగెవరు? చెత్త పోగుచేసే ఆ ముష్టిమొహమేనా?''

''ఒక్క నిమిషం ఆగండి. కాసేపట్లో మనకు కేసు ఫలితం తెలుస్తుందనుకుంటాను. అరుగో, గౌరవనీయులైన డిస్ట్రిక్టు అటార్నీగారు దయచేస్తున్నారు. వారితోపాటు జడ్జి హేజెల్ గారు కూడా వస్తున్నారు,'' అన్నాడు మేసన్.

వాళ్ళిద్దరూ మేసన్ కూర్చున్న వైపుగా వచ్చారు. లాంఛనప్రాయంగా నమస్కారాలు ముగిశాయి. మేసన్ లేచి నిలబడ్డాడు.

జడ్జి హేజెల్ కోర్టు హాల్లో తాను ప్రయోగించే అత్యంత గంభీరమైన కంఠస్వరంలో చెప్పడం మొదలెట్టాడు. ''చాలా విచారకరమైన పరిస్థితి ఎదురైంది. ఫ్రాంక్ బెర్నాల్... వెల్...,'' అంటూ ఎలా చెప్పాలో తోచనట్టు డిస్ట్రిక్టు అటార్నీ వైపు చూశాడు.

''ఎవరో అతన్ని పట్టుకుని ఎక్కడో దాచేశారు,'' అన్నాడు వెర్నన్ ఫాషర్.

''అతను కనిపించడం లేదు. ఎక్కడికో మాయమైపోయాడు,'' చెప్పాడు జడ్జి హేజెల్.

''అలా జరుగుతుందని నాకు ముందే తెలుసు,'' అన్నాడు మేసన్.

''బెర్నాల్ కనిపించకుండా పోవడానికి అతని మీద మీరెలాంటి వత్తిడి తీసుకొచ్చారో దయచేసి చెప్తారా?''

''ఆగండి జడ్జిగారూ. క్రాసెగ్జామినేషన్ చేయడం తప్ప అతని మీద నేనెలాంటి వత్తిడి తేలేదు,'' అన్నాడు మేసన్.

''ఆ జాబితా మీద తేదీ వేయడంలో పొరపాటు జరిగిందని మీకు ముందే తెలుసా?''

''అందులో పొరపాటుగా జరిగిందేం లేదు. బెర్నాల్ దొరికాక అతనే ఉద్దేశపూర్వకంగా ఆ జాబితా మీద తేదీ మార్చేశాడని మీకే తెలుస్తుంది. అతను కంపెనీ డబ్బు తినేశాడు. ఆ విషయం బయటపడితే ఉద్యోగం వూడుతుందని అతనికి తెలుసు. దాంతో అతనికి లక్షడాలర్ల రెడీ క్యాష్ అవసరమైంది. అందుకోసం కొంత కాలంగా అతనీ దొంగతనాన్ని ప్లాన్ చేస్తూ వస్తుండాలి. కార్బిన్‌కు క్రిమినల్‌గా పాత రికార్డుందని తెలుసుకున్నాడు. బ్యాంకు వాళ్ళ నోట్ల జాబితా రాసే ఏర్పాటు చేశాడు. వాల్టుకు బర్‌గ్లర్ అలారం ఏర్పాటు చేసినవాడు అతనే కాబట్టే దాన్నెలా పనిచేయకుండా చేయాలో సహజంగా అతనికే తెలుస్తుంది. తాగుబోతని తనకు ముందుగా తెలిసిన వ్యక్తినే కావాలని ఎంచుకుని నైట్‌వాచ్‌మన్‌గా నియమించాడు. ఇక మిగిలింది సరైన సమయంలో తన ప్లాను అమల్లో పెట్టడమే. ఆ ప్రకారమే కార్బిన్‌ని ఉద్యోగంలోంచి తీసేశాడు. ఒకటో తేదీనాడు తయారైన నోట్ల జాబితా ఎనిమిదో పేజీలో రికార్డు చేసిన నెంబర్లుగల నోట్లు కార్బిన్‌కు రావలసిన జీతంగా ఇచ్చేలా చూశాడు.

''తర్వాత పదిహేనో తేదీనాటి జాబితాలోంచి ఎనిమిదో పేజీ తీసేసి ఒకటో తేదీనాటి జాబితాలోని ఎనిమిదో పేజీని దాని స్థానంలోకి తారుమారు చేశాడు. అంత సింపుల్‌గా అందర్నీ బోల్తా కొట్టించ గలిగాడు.

''ఆ తర్వాత వాచ్‌మన్ తాగే విస్కీలో మత్తుమందు కలిపాడు. యాసిటలిన్ టార్చితో వాల్టుకు రంధ్రం చేసి తలుపు తెరిచాడు. కంచే చేను మేసింది. తాను కాపాడాల్సిన కంపెనీ డబ్బుతనే దోచేశాడు.''

''మీకిదంతా ఎలా తెలుసో అడగొచ్చా?'' డిమాండ్ చేశాడు జడ్జి హేజెల్.

''తప్పకుండా అడగొచ్చు,'' చెప్పాడు మేసన్. ''తనకా నోట్లిచ్చినవాడు నెస్బిట్ అని నా క్లయింటుతో చెప్పాడు. సేఫ్‌లోని చిన్న సొరుగులోంచి నెస్బిట్ ఆ డబ్బు తనకు తీసిచ్చాడన్నాడు. అదేమాట ఇన్స్‌పెక్టర్‌తో కూడా అతను మొరపెట్టుకున్నాడు. అయితే అతను చెప్పిన మాట నమ్మిన పాపాన పోయినవాడ్ని మాత్రం నేనొక్కడ్నే. మనిషిని నమ్మడం అప్పుడప్పుడూ మంచి ఫలితాలు కూడా ఇస్తుంది యువరానర్. గతంలో అతనేదో తప్పిదం చేస్తే మాత్రమేం? నా క్లయింటు నిర్దోషి అని విశ్వసించడం వల్ల బెర్నాల్ గానీ నెస్బిట్ గానీ అసలు నేరస్తుడై వుండాలని వూహించాను. ఆ ఇద్దర్లో పాత జాబితాలు ఎవరి దగ్గరున్నాయ్? బెర్నాల్ దగ్గర. అప్పుడు తట్టింది నాకు బెర్నాలే అసలు దొంగై వుండాలని.

''కంపెనీ ఉద్యోగిగా బెర్నాల్‌కు అందర్తోపాటు ఒకటో తేదీనాడు జీతం వచ్చింది. తనవంతుకొచ్చిన ఇరవై డాలర్ల నోట్ల నెంబర్లు ఒకటో తేదీనాటి జాబితాలో ఎక్కడున్నాయో చూశాడు. ఎనిమిదో పేజీలో వున్నాయి. ఆ తర్వాత అతను చేయాల్సిందల్లా ఆ సొరుగులోని ఇరవై డాలర్ల నోటు తీసేసుకుని వాటికి బదులుగా తన జీతంలోని ఇరవై డాలర్ల నోట్లు అందులో వుంచేయడమే. అదే చేశాడు. ఆ తర్వాత కార్బిన్‌ని పిలిచి ఉద్యోగంలోంచి తీసేశాడు. అతని పథకం అప్పుడు పారింది.

''నా పాయింటు నిరూపించుకోవడానికి అతన్ని సాక్షిగా నేను కోర్టుకు రప్పించడంతో జరిగిందేమిటో నాకు తెలిసిపోయిందని అతనికి అర్థమైంది. అప్పుడే నేను విరామం కోరాను. బెర్నాల్ పారిపోవడానికి అవకాశం ఇవ్వడం కోసమే నేనలా చేశాను. అనుమానితుడు పారిపోవడమే అతను నేరం చేశాడనడానికి సాక్ష్యం. ఒకే వృత్తిలో వున్నవాళ్ల మధ్య ఇచ్చి పుచ్చుకోవడాలంటూ వుండాలి. ఇది డిస్ట్రిక్ట్ అటార్నీ గారికి వృత్తిగతంగా నేనిచ్చిన కానుక. బెర్నాల్‌ని అరెస్టు చేశాక అది వారికి సాయపడుతుంది.''

— వచ్చేవారం మరో పసందైన డిటెక్టివ్ కథ.